# మనం వరంగల్
## ఉమ్మడి జిల్లా అనుబంధం

మంగళవారం, అక్టోబర్ 31, 2023 | పేజీలు :




### అధికారంలోకి వస్తుంది...
## ఆరు గ్యారెంటీలను ఇస్తుంది కాంగ్రెస్

- **కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర**

**స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 30, మనం న్యూస్ :** స్టేషన్ ఘన్పూర్ మండల పరిధిలోని రాఘవపూర్, మీదికొండ గ్రామాలలో రచ్చబండ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 9 సంవత్సరాల నుండి పరిపాలిస్తున్న నాయకులు ఇప్పటివరకు ఏమి పట్టించుకోలేదని గ్రామాలకు సరైన రోడ్డు సౌకర్యం, పేదలకు ఇండ్లు, విద్యార్థులకు సరైన పాఠశాల, ప్రభుత్వా దవఖానా లేదని, డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరించాలని, రాఘవపూర్ ప్రధాన రహదారి ప్రక్కన సర్వీస్ రోడ్డును ఏర్పాటు చేయాలని, 392 సర్వేలో ఆనాడు కాంగ్రెస్ హయాంలో కేటాయించిన ఇండ్ల స్థలాలను మళ్లీ అక్కడే నివసిస్తున్న ప్రజలకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శించారు. ఈ సమస్యలకు పరిష్కారం ఒక్కటే నని, స్టేషన్ ఘన్‌పూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను గెలిపించాలని కోరారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసింది కానీ నేటి కేసీఆర్ ప్రభుత్వం 9 సంవత్సరాలు గడిచినా రైతులుకు పూర్తిగా రుణమాఫీ చేసిన దాఖలు లేవు కొత్తగా రుణాలు ఇచ్చిన సందర్భం లేదు ఆనాడు రైతులకు సబ్సిడీ కింద ఎరువులు వ్యవసాయ పనిముట్లు డ్రిప్ పైపులు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని, ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి -మిగతా 2లో



### రాబోవు తరాలకు ఉద్యోగ ఉపాధి కల్పన జరగాలి తప్ప
# కత్తులు కటార్లు కాదు

- **ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**



**వరంగల్, అక్టోబర్ 30, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎల్బీనగర్ లోని కాస్మో ఫంక్షన్ హాల్ లో మైనారిటీ మత పెద్దలు మైనారిటీ ముఖ్య నాయకులతో సమావేశమైన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ... మీ యొక్క ఓటు విలువ మీ పిల్లల భవిష్యత్తు వారి భవిష్యత్తు కోసం మీరు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి పోరాడి సాధించుకున్న తెలంగాణ బంగారు తెలంగాణ దిశగా సాగుతున్నాం ఒక్కొక్క అడుగు ముందుకు వేస్తూ అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా ముందుకు సాగుతున్నాంఆనాడు పరిపాలించిన కాంగ్రెస్ పాలకులు ఈ ప్రాంతం ఏ మాత్రం అభివృద్ధి చేయలేదు నేను ఎమ్మెల్యే అయ్యాక ఈ ప్రాంతానికి కలెక్టరేట్ తీసుకొచ్చాను జిల్లా కేంద్రం,1250 కోట్లతో 24 అంతస్తులతో మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మిస్తున్నాం నూతన బస్ స్టేషన్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఏడు గురుకుల పాఠశాలలో ఇలా ఎన్నో ఈ ప్రాంతానికి తీసుకొచ్చాను. 11 సార్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఈ నియోజకవర్గానికి ఏం తీసుకొచ్చారు నేడు అత్యవసరమైతే పెద్ద దావాఖానకు వెళ్లాల్సి వస్తే హైదరాబాద్ కు పరుగులు తీయాల్సి వచ్చేది కానీ నేడు మనకు అందుబాటులో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఐదు నిమిషాల్లో చేరే విధంగా మనకు అందుబాటులో పెద్ద హాస్పిటల్ నిర్మాణం జరుగుతుంది. అది ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలన దక్షతకు నిదర్శనం కాంగ్రెస్ పాలకులకు 55 సంవత్సరాలు అవకాశం కల్పించారు నాకు కేవలం ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారు. అందులో రెండు సంవత్సరాలు కరోనాలో పోయింది మిగిలిన మూడు సంవత్సరాలు 4100 కోట్లతో అభివృద్ధి పనులు మొదలుపెట్టాం కరోనా కష్ట కాలంలో నా ప్రజలు బాగుండాలని మూడు మాస్కులు ధరించి ప్రజల కోసం తిరిగి అవసరమైన వారికి బెడ్స్ రెమెడీసివర్ ఇంజక్షన్ ఇప్పించి 25 వేల మందికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఇప్పుడు ఓట్ల కోసం వస్తున్న నాయకులు కరోనా సమయంలో ఎక్కడ పోయారు ఇప్పుడు ఓట్లు వస్తున్నాయి కాబట్టి ప్రజలు గుర్తుకొచ్చారా

-మిగతా 2లో

### కిట్స్‌లో వరంగల్ జిల్లా
## టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్-2023 వాలెడిక్టరీ



**వరంగల్, అక్టోబర్ 30, మనం న్యూస్ :** వరంగల్ జిల్లా టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్-2023 ఆటల పోటీ విజయవంతముగా ముగిసింది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీఫ్ ఇంజనీర్ (రిటైర్డ్) టిఎస్ జెన్‌కో, టేబుల్ టెన్నిస్ కోచ్ ఎస్ రమేష్ హాజరైనారు. అక్టోబర్ 30, 2023 సోమవారము వరంగల్ జిల్లా టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్-2023 యొక్క వాలెడిక్టరీ ఇండోర్ స్టేడియం, కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ (కిట్స్ వరంగల్ - కిట్స్ డబ్ల్యు) లో విజయవంతముగా నిర్వహించారు అని కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన టిఎస్ జెన్‌కో చీఫ్ ఇంజనీర్ (రిటైర్డ్), టేబుల్ టెన్నిస్ కోచ్ ఎస్ రమేష్ మాట్లాడుతూ ఓడిపోవడం, గెలుపొందడం ముఖ్యం కాదని క్రీడల్లో భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. టేబుల్ టెన్నిస్ ఆడటం ద్వారా మానసిక తీక్షణత, ప్రతిచర్యలు, సమతుల్యత, కాలు, చేయి, కోర్ బలం, ఏరోబిక్ ఫిట్‌నెస్ సాధించవచ్చు, అంతేకాకుండా ఇది మానసిక, శారీరక ఆరోగ్యానికి ప్రయోజనం -మిగతా 2లో

## ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు

**- వీడియో కాన్ఫరెన్స్ లో భారత ఎన్నికల కమిషన్ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్**



**జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 30, మనం ప్రతినిధి :** రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ను సక్రమంగా నిర్వహించేందుకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని భారత ఎన్నికల కమిషన్ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ అన్నారు. న్యూ ఢిల్లీ నుంచి భారత ఎన్నికల కమిషన్ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ సోమవారం రాష్ట్రంలోని అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ సన్నద్ధత పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా ఎన్నికల అధికారులతో -మిగతా 2లో



## రాబోవు తరాలకు ఉద్యోగ ఉపాధి కల్పన జరగాలి

**మొదటి పేజీ తరువాయి....** కరోనా సమయంలో ఒకరు పొల్టీ లో ఉంటే మరొకరు ఫామ్ హౌస్ లో ఉన్నారు. ప్రజలు ఇబ్బంది పడుతుంటే వారి బాధ్యత తీసుకోవాల్సిన నాయకులు వారు బాగుంటే చాలని ప్రజల్లోకి రాలేదు అయినా మనకు ఆపతి వస్తే ఎక్కడో వంచనగిరి వర్ధన్నపేట లో ఉండేవారు మన బాగోగులు ఏం చుస్తారు. స్థానికేతరులకు మన గోసలు పట్టవు కొందరు పెద్దలు వాళ్లకు వకాలత్ పుచ్చుకుంటున్నారు. ఆ పెద్దవాళ్లు మంచోళ్లే వారిని మభ్యపెడుతున్నారు. వారిని కాకుండా వారి వెనక ఉన్న సైతాన్ ను చూసి నిర్ణయం తీసుకోవాలి ముస్లింల యొక్క ఆత్మాభిమానాన్ని కాలరాసి ముస్లింలను అవమానపరిచి ఇష్టానుసారంగా ముస్లింలపై మాట్లాడిన భారతీయ జనతా పార్టీ, ఇతరులను పెద్దలు సపోర్ట్ చేయడం అనేది కరెక్ట్ కాదు ముస్లింల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడిన వారిని లెక్కచేయకూడదు ఆలోచించి నిర్ణయం తీసుకోండి మన అభివృద్ధికి సంక్షేమానికి నష్టం జరిగే పని మీరు చేస్తే మీ పిల్లల భవిష్యత్తు ఆగమవుతుందని ఇప్పటికే వరంగల్ తూర్పు నియోజకవర్గం పై మంచి విజన్ ప్రణాళికతో అభివృద్ధిని కొనసాగించడానికి సిద్ధంగా ఉన్నాము ఇప్పటికే నియోజకవర్గంలో మౌలిక వసతులు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. రాబోవు రోజుల్లో కంపెనీలు తీసుకొచ్చి మన బిడ్డలకు ఉపాధి దొరికే విధంగా చేస్తా ముఖ్యమంత్రి కేసీఆర్ సంగెం మండలంలో మెగా టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేశారు. ఇప్పటికే మూడు కంపెనీలు నెలకొల్పడం జరిగింది. రాబోవు తరానికి ఉద్యోగ ఉపాధి కల్పన కావాలి తప్ప కత్తులు కటార్లు కాదు ఒకరి ఇంట్లో వాళ్ళు చెప్తే ఎమ్మెల్యే కావాలని ఆశ,మరొకరికి మన మీద ఎక్కి సవారీ చేయాలనే దృక్పథంతో అధికార దాహంతో ప్రాకులాడుతున్నారు.కానీ నేను ఒక నిరుపేద బిడ్డగా లారీ డ్రైవర్ కొడుకుగా 500 రూపాయల నౌకరి నుండి ప్రారంభమై కష్టపడి అంచలంచలుగా ఎదిగి నేడు ఎమ్మెల్యేగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి దిశగా తీసుకోబోతున్నాం, నేను లోకల్ పుట్టింది ఇక్కడే చచ్చేది ఇక్కడే కానీ ఆ ఇద్దరు వంచనగిరి వర్ధన్నపేట నుండి మన మీద ఎక్కి సవారీ చేయడానికి వస్తున్నారని ఆలోచించి నిర్ణయం తీసుకోండి అభివృద్ధి చేస్తున్న నన్ను ఆశీర్వదించి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించండన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహమ్మద్ ఫుర్కాన్, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు అనిల్, మైనారిటీ మత పెద్దలు ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు హాజరయ్యారు

## అధికారంలోకి వస్తుంది...

**మొదటి పేజీ తరువాయి....** గెలిపించాలని ఆమె ప్రజల్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డికి దక్కినదని అయితే ఈరోజు రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం మరింత ముందుకు సాగుతుందని తప్పకుండా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమాలలో మండల అధ్యక్షులు శిరీష్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీరాములు, కోరుకొప్పుల మహేందర్, శ్రీనివాస్, నాగయ్య, నరేందర్ రెడ్డి, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా నాయకురాలు, యువజన నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రజలు పాల్గొన్నారు.

**మీదికొండ మాజీ సర్పంచ్ శ్రీరాములు కాంగ్రెస్ పార్టీలోచేరిక...**

స్టేషన్ ఘన్‌పూర్ పరిధిలోని మీదికొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ నాగరబోయిన శ్రీరాములు ఏఐసిసి పర్యవేక్షకురాలు చారులత, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేయడం జరిగినది. రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మండల ముఖ్య నాయకులు, అనుబంధం సంఘాల అధ్యక్షులు, మహిళా నాయకురాలు, యువజన నాయకులు, మీదికొండ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## కిట్స్‌లో వరంగల్ జిల్లా ...

**మొదటి పేజీ తరువాయి....** చేకూర్చే సామాజిక అవుట్‌లెట్‌ను అందిస్తుంది అని తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక రెడ్డి మాట్లాడుతూ టేబుల్ టెన్నిస్ మెదడును పదునుగా ఉంచుతుందని, హృదయ స్పందన సమతుల్యతను, మానసిక దృఢత్వాన్ని మెరుగుపరుస్తుందన్నారు. ఈ టోర్నమెంట్‌లో అండర్-11, అండర్-13, అండర్-15, అండర్-17, అండర్ 19 బాల బాలికలకు, పురుషుల, మహిళలకు టేబుల్ టెన్నిస్ పోటీలు క్రీడాకారులకు సింగిల్స్, డబుల్స్ పోటీలు నిర్వహించారు అని తెలిపారు. రెండు రోజుల్లో 100 మంది పైగా పార్టిసిపెంట్స్ ఆడారన్నారు.ఈ ముగింపు కార్యక్రమంలో వరంగల్ జిల్లా డబ్ల్యుడిటిటిఏ అధ్యక్షులు, కిట్స్ వరంగల్ మేనేజ్‌మెంట్ సభ్యులు ఆకారపు హరీష్, గౌరవ అతిథిగా డబ్ల్యుడిటిటిఏ ఉపాధ్యక్షులు సునీల్ కుమార్, డబ్ల్యుడిటిటిఏ ప్రధాన కార్యదర్శి, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి డాక్టర్ ఎం శ్రీనివాస్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఫ్యాకల్టీ, మహేష్, వెంకటస్వామి, హెడ్స్, డీన్లు, అధ్యాపకులు, సిబ్బంది, అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ అండ్ ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ డి ప్రభాకరా చారి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు, నవంబర్ 1,2 తేదీలలో ప్రపంచ తెలుగు క్రిస్టియన్ కాన్ఫరెన్స్

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 30, మనం న్యూస్ : నేడు, నవంబర్ 1,2 తేదీలలో ప్రపంచ తెలుగు క్రిస్టియన్ కాన్ఫరెన్స్ క్రైస్ట్ వర్షిప్ సెంటర్ ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్స్ రాజమండ్రి లో నేడు మంగళవారము, బుధవారము, గురు వారం ప్రతిరోజు ఉదయము 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు క్రైస్తవ సంగీత విద్వాంసులు, గాయనీ గాయకులచే మధురమైన ఆత్మీయ గానాలు, సంగీతంలో అలరింప చేస్తారని విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు తెలిపారు.




## ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకం

**-జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ ఇలా త్రిపాఠి**
**-బాధ్యతాయుతంగా, నిబద్ధతతో పిఓ, ఏపిఓ, ఓపిఓ లు సమన్వయంతో కలిసి ఎన్నికల నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలి**



**ములుగు, అక్టోబర్ 30, మనం న్యూస్ :** ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకం అని, బాధ్యతాయుతంగా, నిబద్ధతతో పిఓ, ఏపిఓ, ఓపిఓ లు సమన్వయంతో ఎన్నికల నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వం ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లలో పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాలలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు చేయవలసిన విధులపై మాస్టర్ ట్రైనర్స్ చే రెండవ రోజు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ పిఓ అంకిత్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులూ లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేందుకు పోలింగ్ అధికారులు కీలక పాత్ర పోషించాలని అందుకు కావాల్సిన అన్ని విషయాలపై అవగాహన కల్పించడం కోసం ఇప్పటికే మాస్టర్ ట్రైనర్స్ చే శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలింగ్ కు ఒకరోజు ముందు, పోలింగ్ రోజు, పోలింగ్ అధికారులు తీసుకోవాల్సిన చర్యలు, విధులు ఏమిటి అనేది స్పష్టంగా తెలుసుకోవాలని, ఎన్నికల నిబంధన ప్రకారం విధులు నిర్వహించాలన్నారు.

పోలింగ్ రోజు పోలింగ్ ప్రారంభానికి (90) నిమిషాల ముందు అన్ని పార్టీల ఏజెంట్ల సమక్షంలో మాక్ పోల్ నిర్వహించాలన్నారు, ఓటరు జాబితాలో పోస్టల్ బ్యాలెట్, చనిపోయిన వారి వివరాలు, తదితర వివరాలను మార్క్ చేయబడి ఉంటుందని ఓటు వేయడానికి వచ్చే ఓటరు వద్ద నుండి మొదటి ప్రాధాన్యత ఎపిక్ కార్డు తో (12) రకాల ఇతర ప్రభుత్వ గుర్తింపు పొందిన కార్డులను వినియోగించుకోవచ్చున్నారు. పోలింగ్ కు ఒక రోజు ముందు పోలింగ్ సామాగ్రి తీసుకున్న తర్వాత పోలింగ్ కేంద్రంలో కావలసిన ఏర్పాట్లను అన్ని పూర్తి చేసుకొని సిద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల విధులకు సంబంధించి ప్రతి విషయాలు బుక్‌లెట్ రూపంలో అందించడం జరిగిందని తెలిపారు. రెండవ రోజు 382 మంది హాజరు అయ్యారని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఈఓ పానిని, సిపిఓ ప్రకాష్, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ ఆఫీసర్ జయదేవ్, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు

**మొదటి పేజీ తరువాయి....** పాటు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఉన్నారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల కమిషన్ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 3 న విడుదల అవుతుందని, నవంబర్ 3 నుంచి నవంబర్ 10 వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణకు అర్ఓ కార్యాలయంలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని, రిటర్న్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ సమయంలో సమయపాలన పాటించాలని, ఒకే గడియారం ఉండాలని అన్నారు. మనకు వచ్చిన ప్రతి నామినేషన్ వివరాలను ఆన్ లైన్ యాప్ లో నమోదు చేయాలని తెలిపారు.

ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి తప్పనిసరిగా ఓటరు జాబితా వివరాలు అందించాలని, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తింపు లేని పార్టీల అభ్యర్థులకు గుర్తులు కేటాయించే సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, తాజాగా అందుబాటులో ఉన్న ఫ్రీ గుర్తులను మాత్రమే కేటాయించాలని కోరారు. నామినేషన్ ప్రక్రియ ముగిసిన తరువాత అవసరమైన బ్యాలెట్ పేపర్ల తయారీ బ్యాలెట్ యూనిట్లు పోస్టల్ బ్యాలెట్స్ సిద్ధం చేసుకోవాలని, అభ్యర్థుల సమక్షంలో ఈవీఎం యంత్రాల రెండవ ర్యాండమైజేషన్ చేపట్టాలని, అభ్యర్థులు అధికంగా ఉంటే సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పెండింగ్ ఓటర్ నమోదు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సక్రమంగా జరిగేందుకు ఓటరు స్లిప్పుల పంపిణీ చేయాలని, ఈవిఎం యంత్రాల భద్రపరిచే స్ట్రాంగ్ రూం, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల్లో అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. ఈవీఎం యంత్రాలు తరలించే సెక్టార్ అధికారులకు అవసరమైన భద్రత కల్పించాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని, పోలింగ్ కేంద్రాల జాబితా అభ్యర్థులకు రాజకీయ పార్టీలకు అందజేయాలని, పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు ప్రత్యేక వసతుల కల్పన పై శ్రద్ధ వహించాలని కోరారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని, ఎన్నికల విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు సిబ్బంది, మీడియా ప్రతినిధుల, అత్యవసర సేవల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలు తూచా తప్పకుండా అమలు చేయాలని, సి విజల్ యాప్ ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుని వెళ్ళాలని అన్నారు. జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మీడియా సెంటర్లు ఏర్పాటు చేయాలని, ఎన్నికల రికార్డులకు సంబంధించి ప్రతి అంశం భద్రపరచాలని అన్నారు. రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు అవసరమయ్యే వివిధ రకాల అనుమతులను ఫస్ట్ కం ఫస్ట్ సర్వ్ ప్రాతిపదికన నిష్పక్షపాతంగా అందించాలని వివరించారు. ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఎన్నికల తనిఖీలలో భాగంగా నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, జిల్లాలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కమిటీ ప్రతి రోజు వచ్చే అప్పీల్ పై చర్చించి నిర్ణయం తీసుకోవాలని, రూ.10 లక్షల కంటే అధికంగా నగదు జప్తు చేసిన సమయంలో ఐటి అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. నవంబర్ 3 నుంచి ఎన్నికల పరిశీలకుల క్షేత్రస్థాయి పర్యటన ఉంటుందని సన్నద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల విధులు సకాలంలో నిష్పక్షపాతంగా, నిబంధనల మేరకు నిర్వహించాలని, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ జరగాలని వారు అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అర్‌డిఓ రమాదేవి, ఎన్నికల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# గులాబీ సర్కారుకు అండగా వరంగల్ తూర్పు ప్రజలు

**-ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**



**వరంగల్, అక్టోబర్ 30, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం ప్రజలంతా గులాబీ సర్కారుకు అండగా ఉన్నారని ఎమ్మెల్యే నరేందర్ అన్నారు. నియోజకవర్గంలోని వివిధ పార్టీలకు చెందిన యువకులు ఏఎస్ఎం కళాశాల వద్దనున్న ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారందరినీ కాపాడుకుంటానని ప్రజలందరికీ సహకారంతో నియోజకవర్గాన్ని మరింత గొప్పగా అభివృద్ధి చేస్తానని యువకులకు ఉద్యోగ ఉపాధి కల్పన ధ్యేయంగా తాను పనిచేస్తున్నానని రాబోవు రోజుల్లో ఇన్నర్ రింగ్ రోడ్డు చుట్టూ కంపెనీలో ఏర్పాటుకు కృషి చేసి మన బిడ్డలకు ఉపాధి దొరికే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకున్నానన్నారు రాబోయే ఎన్నికల్లో ముందుండి నడిచి యువకులంతా ఏకమై ముఖ్యమంత్రి కేసీఆర్ గులాబీ సర్కారుకు అండగా ఉండాలని కారు గుర్తుపై ఓటు వేసి తనని మరో మారు గెలిపించాల్సిందిగా ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిలో మునుకుంట్ల శ్రీను, మునుగుంట్ల దిలీప్ మునుగుంట్ల గణేష్, చపర్తి రాజు కందుల రవి మునుకుండ్ల ప్రకాష్ కందుల యాదయ్య, కంబాల ప్రశాంత్, మునుకుంట్ల నితీష్,మునుగుంట్ల ప్రశాంత్, పొగాకు నాగరాజు, మనుకుంట్ల, అశోక్ మూనుకుంట్ల శ్రీనాథ్, మునుకుంట్ల శరత్, మునుకుంట్ల సాయి, కత్తెరపల్లి వికాస్, ఎండి రబ్బాని, కంబాల సాయి, వంశీ, మునుగుంట్ల అజయ్ పాటు తదితరులు పార్టీలో చేరారు.

# ఎన్నికల వేళ దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్ కరీమాబాద్, అక్టోబర్ 30, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం 32 వ డివిజన్ కరీమాబాదులో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ స్థానిక కార్పొరేటర్, అధ్యక్షులు, ఇంచార్జ్, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యి దిశానిర్దేశం చేశారు.

# విస్తృతంగా పోలీస్ ల వాహన తనిఖీ



**వాజేడు, అక్టోబర్ 30, మనం న్యూస్ :** ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోగల చెరుకూరు గ్రామ శివారులో 160 వ జాతీయ రహదారిపై సోమవారం స్థానిక ఎస్సై చల్లా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విస్తృతంగా వాహన తనిఖీ చేపట్టారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ మండలంలో అక్రమ డబ్బు, మద్యం, గుడుంబా మొదలగు వాటిపై ప్రత్యేక దృష్టితో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ వాహన పత్రాలను, డ్రైవింగ్ లైసెన్స్, చూసి ప్రయాణికుల చిరునామా వెళుతున్న ప్రదేశంపై సమాచారాన్ని సేకరించారు. ఎలక్షన్ మోడల్ కోడ్ ఆఫ్ కండక్టులో భాగంగా మండలంలో ఎటువంటి అక్రమాలకు తావు లేకుండా అన్ని గ్రామాల్లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తూ భద్రత కట్టుదిట్టం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సిఆర్పిఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి : ఎమ్మెల్యే చల్లా

**-బిజెపి, కాంగ్రెస్ నుంచి చేరికల జోరు**

**-మన గెలుపును ఏ దుష్టశక్తులు అడ్డుకోలేరు**



**గీసుగొండ, అక్టోబర్ 30, మనం న్యూస్ :** బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి గారు అన్నారు. సోమవారం గీసుగొండ మండలం దస్రు తండా, నందనాయక్ తండా గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బిజెపి నాయకులూ గులాబీ గూటికి చేరారు. వారికి ఎమ్మెల్యే ధర్మారెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం మరింత అభివృద్ధి కావాలంటే కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చాలన్నారు. ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు అవున్నా యన్నారు ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తున్నాని తెలిపారు. మతం పేరుతో కులం పేరుతో ఓట్లు అడుగుతున్న వారికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. 24 గంటలు కరంట్ ఇస్తున్న కేసీఆర్‌ను బీఆర్ఎస్ ఆశీర్వదించాలన్నారు. పార్టీకోసం పని చేసే ప్రతి కార్యకర్తకు ప్రత్యేక గుర్తిపు ఉంటుందన్నారు.పార్టీలో చేరిన వారిలో బాదావత్ గణేష్ (వార్డ్ మెంబెర్, కాంగ్రెస్), బాదావత్ బాలు (మాజీ వార్డ్ మెంబెర్), బానోత్ వెంకన్న, బాదావత్ గణేష్, భూక్యా బాలు, హాలావత్ రాజు, హాలావత్ వీరన్న, హాలావత్ రమేష్, నరేందర్, సునీల్, విజయ్, హేమంత్, పూర్ణాచెందెర్, అఖిల్, గణేష్, వెంకన్న,రమేష్, సంతోష్, రాజు, ఓంకార్, నర్సింహా, రాజు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామా పార్టీ అధ్యక్షులు మోతీ లాల్, సోషల్ మీడియా కోర్డినేటర్ లెనిన్ గౌడ్, జాగృతి జిల్లా అధ్యక్షులు యర బాలకృష్ణ, జున్న రాజు యాదవ్, మండల యూత్ అధ్యక్షులు శ్రీకాంత్, దళిత బంధు కన్వీనర్ కోట ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# మీ మధ్య పుట్టి పెరిగిన మీ బిడ్డను నేను

**- పేదరికం నుండి ఈ స్థాయికి వచ్చా మీ ఆశీర్వాదమే నాకు బలం...**

**- ఈ ప్రాంతాన్ని అభివృద్ధిలో ముందుంచా**

**- ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ ఆశీర్వాదంతో గొప్పగా అభివృద్ధి చేశా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**



**వరంగల్ టౌన్, అక్టోబర్ 30, మనం న్యూస్ :** వరంగల్ 33 వ డివిజన్ పెరుకవాడలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సోమవారం హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెరుకవాడ నేను పుట్టి పెరిగిన ప్రాంతం ప్రతీ వాడ నేను తిరిగినవాన్ని,నా బాల్యం మీ మధ్య గడిచింది నేను మీ మధ్య పెరిగిన వాన్ని అందరూ నన్ను తమ సొంత బిడ్డలా చూసుకుంటారు, ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసాను అర్హులైన పేదలను డబల్ బెడ్ రూమ్, గృహలక్ష్మీ అందజేస్తాం, నేను పుట్టి పెరిగిన ప్రాంతాన్ని అభివృద్ధి చేసి మీ మన్ననలు పొందుతున్నా ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చేస్తున్నాం, పెరుకవాడ అభివృద్ధి అద్భుతంగా చేశాం ప్రతి గల్లిలో రోడ్లు డ్రైనేజ్ ఏర్పాటు చేశా నాడు వర్షం పడితే ఇబ్బంది నేడు ఆ ఇబ్బందులు అన్ని తొలగించించాం, నియోజకవర్గంలో జిల్లా కేంద్రం తీసుకువచ్చాం తద్వారా భూముల దరలు పెరిగాయి, అభివృద్ధి వేగమై, ఉద్యోగ ఉపాది అవకాశాలు కలుగుతాయి. జిల్లాలో సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి 1250 కోట్లతో 24 అంతస్తులతో నిర్మిస్తున్నాం, నియోజకవర్గంలో అద్భుతమైన రోడ్లు, డ్రైన్స్ నిర్మించాం, 60 ఏండ్ల కల అండర్ బ్రిడ్జ్ వెంట్ నిర్మాణం చేపట్టాం, 220 కోట్లతో రంగశాయిపేట ఇన్నర్ రింగ్ రోడ్ నిర్మిస్తున్నం, వృద్దులను, దివ్యాంగులను, ఒంటరి మహిళలకు ఆసరాగా పింఛన్ అందిస్తున్నాం, కేసీఆర్ మ్యానిఫెస్టోలో ఆసరా పెన్షన్ 2 వేల నుండి 5వేలకు వికలాంగుల పెన్షన్ 4 వేల నుండి 6 వేలకు పెంచుతున్నారు, మహిళలకు ముఖ్యమంత్రి కేసీఆర్ సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా మూడు వేల రూపాయలు అందించబోతున్నారు, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి గ్యాస్ సిలిండర్ 400 రూపాయలకే అందిస్తాం, రైతుబంధు 16 వేలకు పెంచాం, వైద్యం చేయించుకునేందుకు 15 లక్షల వరకు వెసులుబాటు కల్పిస్తాం, అన్ని వర్గాల ప్రజలను ఆదుకునే ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని అన్నారు. పేదరికం నుండి ఈ ప్రాంతంలో బ్రతికినవాన్ని మీ అందరి సహకారంతో కష్టపడి మీ బిడ్డనైన నేను ఈ స్థానంలో ఉన్నాను మీకు సేవ చేయటం అదృష్టంగా బావిస్తున్నా నేను పుట్టి పెరిగిన ఈ ప్రాంతాన్ని మీ బిడ్డగా అభివృద్ధి చేశాను ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆశీర్వాదంతో 4100 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నాం భవిష్యత్ లో మరింత అభివృద్ధి చేస్తాం, రాబోయే ఎన్నికల్లో మీ ఆశీర్వాదం ఇలానే ఉండాలని, కారు గుర్తుకు ఓటేసి తనకు అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్, డివిజన్ అధ్యక్షులు మిరిపెల్లి వినయ్, ఇంచార్జ్ వడ్డే కోటి ముఖ్య నాయకులు, డివిజన్ ఇంచార్జ్ లు హాజరయ్యారు

## సామాజిక తనిఖీ బృంద సభ్యులతో సమన్వయ సమావేశం



**పర్వతగిరి, అక్టోబర్ 30, మనం న్యూస్ :** ఉపాధి పనులపై పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు రికార్డులను సకాలంలో అప్పగించి, సామాజిక తనిఖీ పారదర్శకంగా జరిగేలా సామాజిక తనిఖీ బృందాలకి సహకరించాలని ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్ కోరారు. పర్వతగిరి మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధి హామీ సిబ్బందికి, సామాజిక తనిఖీ బృంద సభ్యులకు సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. నేటి నుండి సామాజిక తనిఖీ బృందాలు గ్రామాలలో సెప్టెంబర్ 1, 2021 నుండి మార్చి 31, 2023 వరకు జరిగిన ఉపాధి హామీ పనులపై తనిఖీ కి రానున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాస్, ఎపిఓ సుశీల్ కుమార్, ఎస్ఆర్పి నర్సయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, సామాజిక తనిఖీ బృంద సభ్యులు పాల్గొన్నారు.

## దయన్న గెలుపునకు కదిలిన పల్లె ప్రజలు



**పాలకుర్తి, అక్టోబర్ 30, మనం న్యూస్ :** మండలం లోని తిరుమలగిరి, కోతులభాద గ్రామాల పల్లె ప్రజలు మంత్రి దయాకర్ రావు గెలుపుకోసం సోమవారం కదలరని, చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు తెలిపారు. మండల భారత రాష్ట్ర సమితి మండల ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోసం ఇంటింటి బొట్టు కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం గ్రామ బూత్ లెవెల్ సమన్వయ కమిటీలు కోతులబాధ గ్రామంలో గ్రామ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, యువజన నాయకులు, మహిళల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఐకెపి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**హసన్‌పర్తి, అక్టోబర్ 30, మనం న్యూస్ :** హసన్‌పర్తి మండలం లోని పెంబర్తి, జయగిరి,మడిపల్లి, గ్రామాలలో సోమవారం ఐకెపి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ఐకెపి ఎపిఎం ప్రభాకర్ తెలిపారు. వడ్ల కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి ముఖ్య అతిథిగా డిపిఎం ప్రకాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డిపిఎం ప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వివో ఏలు ,సీసీలు పనిచేసి అప్రమత్తంగా ఉండి రైతుల యొక్క వడ్ల కొనుగోలు సందర్భంగా వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కోరారు. ఈ సందర్భంగా రైతులకు తగు సూచనలు చేశారు.

# అభ్యర్థుల గుండెల్లో గుటగుట..










**- కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటాపోటీ ప్రచారాలు..**
**- ఉత్కంఠగా మారినా ఎన్నికలు..**
**- నిలకడగా లేని కార్యకర్తలతో నిరుత్సాహం..**
**- అయినా తానే గెలుస్తానంటూ మేకపోతు గాంభీర్యం**

**జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 29, మనం ప్రతినిధి :** భూపాలపల్లి నియోజకవర్గంలో రాజకీయాలు కొత్త మలుపులు తిరుగుతున్నాయి. దీంతో ఎమ్మెల్యే అభ్యర్థుల గుండెల్లో గుటగుట మొదలైంది. నియోజకవర్గంలో ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటాపోటీగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలు స్థానికంగా ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. ఓవైపు నిలకడలేని కార్యకర్తలతో ఎమ్మెల్యే అభ్యర్థులు లోలోపల నిరుత్సాహ పడుతున్నప్పటికీ, పైకి మాత్రం తానే గెలుస్తానని మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బరిలో నిలువగా, కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా గండ్ర సత్యనారాయణ రావు పోటీ పడుతున్నారు. కాగా పోటీలో అనేకమంది అభ్యర్థులు ఉన్నప్పటికీ ప్రధానంగా భూపాలపల్లి లో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ఉత్కంఠ పోటీ నెలకొంది. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి ప్రభుత్వం నుండి మంజూరు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూనే పార్టీ అధిష్టానం ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ప్రధాన అస్త్రంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు భూపాలపల్లి నియోజకవర్గంలో రెండుసార్లు ఓటమిపాలైనప్పటికీ మూడోసారి కాంగ్రెస్ పార్టీ నుండి బరిలోకి దిగారు. తనకు ఒక్కసారి అవకాశం కల్పించాలని, ఈ ప్రాంతంలో ఉన్న సమస్యలపై పూర్తి అవగాహన ఉందని రాబోయే రోజుల్లో సంపూర్ణ అభివృద్ధి చేస్తానని చెబుతూనే కాంగ్రెస్ మేనిఫెస్టో పథకాలను వివరిస్తూ ముందుకు సాగుతున్నారు.

**- ఓటు అభివృద్ధికా.. సెంటుమెంటుకా..**

భూపాలపల్లి నియోజకవర్గంలో పోటాపోటీగా కొనసాగుతున్న ప్రచార కార్యక్రమాల నేపథ్యంలో చివరికి ఈ ప్రాంత ప్రజలు అభివృద్ధి వైపు మొగ్గు చూపుతారా, లేక సెంటిమెంటు వైపు మొగ్గుచూపి ఓట్లు వేస్తారా అనేది ఈ ప్రాంతంలో ఆసక్తికరంగా మారింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఓటర్లను ఆకర్షించేలా మేనిఫెస్టోలను ప్రవేశపెట్టినప్పటికీ, స్థానికంగా అభ్యర్థుల బలాబలాలను కూడా పరిగణలోకి తీసుకొనిఈ ప్రాంత ప్రజలు ఓటు వేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. భూపాలపల్లిలో ఇప్పటికే రెండుసార్లు గండ్ర వెంకటరమణారెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొంది, తన వంతు కర్తవ్యంగా ఈ ప్రాంతంలో అభివృద్ధి చేసినప్పటికీ, రెండు పర్యాయాలు అతి తక్కువ ఓట్లతో ఓటమిపాలై పుట్టడు దుఃఖంలో ఉండి కూడా నియోజకవర్గాన్ని అంటిపెట్టుకొని ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ కలియ తిరుగుతున్న కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావుకు ఈసారి అవకాశం ఇవ్వాలని కొంతమంది అభిమానులు స్వచ్ఛందంగా ఆయనకు సపోర్టుగా నిలుస్తున్నారు. దీంతో నియోజకవర్గంలో అభివృద్ధికి పట్టం కడతారా, లేక సెంటిమెంటుకు పట్టం కడతారా అనేది నియోజకవర్గ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

**- నిలకడ లేని కార్యకర్తలతో అభ్యర్థుల నిరుత్సాహం..**

భూపాలపల్లి నియోజకవర్గంలో నిలకడలేని కార్యకర్తలు పార్టీ కండువాలు మారుస్తుండడంతో ఎమ్మెల్యే అభ్యర్థులు నిరుత్సాహానికి గురవుతున్నారు. ఎంతో నమ్మకంతో పార్టీ నుండి బీఫామ్ తెచ్చుకొని రంగంలోకి దిగి, మంచి ఊపు మీద ప్రచారాలు నిర్వహిస్తున్న అభ్యర్థులకు కార్యకర్తల అలకలు ఇబ్బందికరంగా మారాయి. మంచి ఊపుతో ఎన్నికల ప్రచారాలకు వెళ్తూ బలోపేతంగా ఉన్న పరిస్థితులలో పార్టీలోని చోటామోటా నాయకులు పార్టీని వీడి కండువాలు మారుస్తుండడంతో ఆందోళన చెందుతున్నారు. సాధ్యమైనంతవరకు అలక బూనిన నాయకులు, కార్యకర్తలను బుజ్జగిస్తున్నారు. అయినప్పటికీ కొంతమంది సొంత పార్టీలో ఇమడడలేక ఎదుటి పార్టీలోకి జంప్ అవుతున్నారు. దీంతో అభ్యర్థుల గుండెల్లో మరింత టెన్షన్ మొదలైంది. ఓవైపు సమయానుకులం లేకున్నా, తీరిక లేకుండా గ్రామాలలో ప్రచారాలు నిర్వహిస్తున్న సమయంలో కింది స్థాయి నాయకులు, కార్యకర్తలు పార్టీలు మారడం అభ్యర్థులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. పార్టీ బలహీన పడుతుందన్న ఆందోళన లోలోన కనిపిస్తున్నప్పటికీ, పైకి మాత్రం మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తూ అభ్యర్థులు ముందుకు సాగుతున్నారు. ఈ పరిస్థితులలో భూపాలపల్లి గడ్డపై ఏ పార్టీ జెండా ఎగురుతుందోననే ఉత్కంఠ ఈ ప్రాంతంలో నెలకొంది.

## మృతుని కుటుంబానికి పరామర్శ



**మొగుళ్లపల్లి, అక్టోబర్ 30, మనం న్యూస్ :** మండలంలోని పెద్దకొమ్మటిపల్లి గ్రామానికి చెందిన గౌడ చేరాలు ఈ రోజు అనారోగ్యంతో మృతి చెందగా తన సహచరుల ద్వారా సమాచారం తెలుసుకున్న జెడ్పిటిసి జోరుక సదయ్య చేరాలు పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి చేరాలు కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు గడ్డం రాజు గౌడ్, బిఆర్ఎస్ నాయకులుజక్కుల రమేష్ యాదవ్, గండు ఓదెలు, మెరుగు బిక్షపతి, మెరుగు సదయ్య, మంద పద్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కార్పొరేటర్ గుంటి కుమారస్వామి కాంగ్రెస్ లో చేరిక

**కాజీపేట,అక్టోబర్ 30,మనం న్యూస్:** కాజీపేటకు చెందిన బిజెపి నాయకుడు,మాజీ కార్పొరేటర్ గుంటి కుమారస్వామితో సహా 300 మంది హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో సోమవారం చేరారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం, దేశంలో బిజెపి ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని విస్మరించి దోచుకుంటు,అప్పుల పాలు చేశారని, పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సహకారం చేసిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీకి కృతజ్ఞతతో మనమంతా రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందని, తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుకోవాలని,పేద ప్రజల సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని,ప్రజా ఆగ్రహానికి బిఆర్ఎస్,బిజెపి గురికాక తప్పదని ఆయన అన్నారు.ప్రచారానికి ఇంటింటికి వెళ్లినప్పుడు ప్రజల ఆదరణ చూస్తుంటే చాలా ఆశ్చర్యమేస్తుందని, ప్రజల అభీష్టం మేరకే ఏ పార్టీ అయినా పనిచేయాలన్నారు.

# బిఆర్ఎస్ నూతన మహిళ గ్రామ కమిటీ ఎన్నిక



**కాటారం, అక్టోబర్ 30, మనం న్యూస్ :** పెద్దపల్లి జిల్లా జెడ్పీ చైర్మన్ మంథని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా మధూకర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ ఛైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్ అదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ మంథిని నియోజక వర్గ మహిళా ప్రధాన కార్యదర్శి, మండల మహిళ అధ్యక్షురాలు రత్నా సౌజన్య రెడ్డి ఆధ్వర్యంలో కాటారం మండలం గంగారం గ్రామంలో సోమవారం నూతన బిఆర్ఎస్ మహిళ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా నీలాల రమ్య, ఉపాధ్యక్షురాలు మారపాక ప్రమీల, నీలాల సారక్క, ప్రధాన కార్యదర్శి ,రాజ పొచక్క, కార్యదర్శి నీలాల లక్ష్మి, కోశాధికారి, మంతెన రమ,కార్యవర్గ సభ్యులుగా మంతెన ముత్తక్క, మారపాక విజయ, మంతెన సుమలత, మంతెన వనజ, మారపాక దివ్య, మంతెన రాజక్క, చిట్యాల రాజక్క, మంతెన మల్లక్క, చిట్యాల లక్ష్మి, మంతెన లింగమ్మ, మొలుగురి కొండక్క, నీలాల మమత లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమితి అధ్యక్షుడు కుడుదుల రాజబాపు, మండల సీనియర్ నాయకురాలు బొల్లం రజిని, గ్రామశాఖ అద్యక్షుడు నాగరాజు, సీనియర్ నాయకులు, చిట్యాల సమ్మయ్య, చీర్ల మల్లారెడ్డి, బండం రాజిరెడ్డి, బాపు రెడ్డి, చిట్యాల కుమార్, చిపెల్లి చిన్ని, మారుపక సుదర్శన్, మారుపాక బాపు, మంతెన రాజేందర్, నీలాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా అసెంబ్లీ ఎన్నికల

# నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు





**-సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్**

**-పెండింగ్ ఓటరు నమోదు దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి**

**-సి విజల్ యాప్ ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుని వెళ్ళాలి**

**-రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ సన్నద్ధతపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్**

**ములుగు, అక్టోబర్ 30, మనం న్యూస్ :** రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ను సజావుగా నిర్వహించేందుకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. సోమవారం న్యూ ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి పాల్గొనగా, జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ గౌష్ ఆలం తో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.

సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ, నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ సమయంలో సమయపాలన పాటించాలని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి తప్పనిసరిగా ఓటరు జాబితా వివరాలు అందించాలని, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కేటాయించే సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అభ్యర్థుల సమక్షంలో ఈవీఎం యంత్రాల రెండవ ర్యాండమైజేషన్ చేపట్టాలని, అభ్యర్థులు అధికంగా ఉంటే సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పెండింగ్ ఓటర్ నమోదు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

పోలింగ్ సక్రమంగా జరిగేందుకు ఓటరు స్లిప్పులను పంపిణీ చేయాలని, ఈవిఎం యంత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూం, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల్లో అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. ఈవీఎం యంత్రాలు తరలించే అధికారులకు అవసరమైన భద్రత కల్పించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని, పోలింగ్ కేంద్రాల జాబితా అభ్యర్థులకు, రాజకీయ పార్టీలకు అందజేయాలని, పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు ప్రత్యేక వసతులు కల్పించాలని అన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు జాబితా సిద్ధం చేయాలని, ఎన్నికల విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులకు, అత్యవసర సేవల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలు తప్పకుండా అమలు చేయాలని, సి విజల్ యాప్ ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుని వెళ్ళాలని అన్నారు.

మీడియా సెంటర్లు ఏర్పాటు చేయాలని, ఎన్నికల రికార్డులకు సంబంధించి ప్రతి అంశం భద్రపరచాలని అన్నారు. రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు అవసరమయ్యే వివిధ రకాల అనుమతులను ఫస్ట్ కం ఫస్ట్ సర్వ్ ప్రాతిపదికన నిష్పక్షపాతంగా అందించాలని అన్నారు.

ఎన్నికల తనిఖీలలో భాగంగా నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, జిల్లాలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కమిటీ ప్రతి రోజు వచ్చే అప్పీల్ పై చర్చించి నిర్ణయం తీసుకోవాలని, 10 లక్షల కంటే అధికంగా నగదు జప్తు చేసిన సమయంలో ఐటి అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. నవంబర్ 3 నుంచి ఎన్నికల పరిశీలకుల క్షేత్రస్థాయి పర్యటన ఉంటుందని సన్నద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ వీడియో సమావేశంలో ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, డిసిఓ సర్దార్ సింగ్, డిప్యూటీ సీఈఓ రమాదేవి, మత్స్య శాఖ అధికారి శ్రీపతి, డిపిఆర్ఓ రఫిక్, తహసిల్దార్లు విజయ భాస్కర్, రవీందర్, రమాదేవి, రాజ్ కుమార్, పోలీస్ అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి మాజీ జెడ్పిటిసి కిష్టయ్య

**-పార్టీలోకి ఆహ్వానించిన కడియం**



**లింగాల ఘనపురం, అక్టోబర్ 30, మనం న్యూస్ :** మండలంలోని గుమ్మడవెల్లి గ్రామానికి చేందిన టీడీపీ మాజీ జెడ్పిటిసి గోసంగి కిష్టయ్య తోపాటు ఇతర పార్టీకు చెందిన నాయకులు, కార్యకర్తలు మొత్తం నాలుబై మంది గ్రామ సర్పంచ్ శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి పార్టీ కండువా కప్పి ఆహ్వానిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి వంశీధర్ రెడ్డి, జిల్లా నాయకులు బొల్లంపల్లి నాగేందర్, బోయిని రాజు, గుర్రం బాలరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు దండిగా సత్యనారాయణ, దండిగా మహేష్, కూకట్ల శ్రీనివాస్ ఉన్నారు.

## ఆరు గ్యారంటీలతో సంక్షేమాభివృద్ధి

**-మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్**



**రఘునాథపల్లి, అక్టోబర్ 30, మనం న్యూస్ :** ఆరు గ్యారెంటీ పథకాలతో అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ అన్నారు. గడప గడపకు సోనియాగాంధీ ప్రకటించిన ఆరు పథకాలను మండలంలోని నిడిగొండ గ్రామంలో పర్యటించి గతంలో కాంగ్రెస్ చేపట్టిన పథకాలను వివరిస్తూ సోనియాగాంధీ ప్రకటించిన ఆరు పథకాలను ప్రజలకు తెలియజేస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కోళ్ల రవి గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గ్రామానికి సిసి రోడ్లు, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గం లోని ఏ గ్రామాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని ఈ గ్రామంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చంద్ర రెడ్డి, జోగా రెడ్డి, లింగాజీ, మినుముల యాదవ రెడ్డి, పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కారించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్**

**ములుగు, అక్టోబర్ 30, మనం న్యూస్ :** సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడి) డిఎస్ వెంకన్న తో కలసి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ డి వేణుగోపాల్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వేణు గోపాల్ మాట్లాడుతూ తమ శాఖకు సంబంధించి వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని, తిరస్కరించిన వాటికి సవివరమైన వివరణ ఇవ్వాలని జిల్లా అధికారులకు సూచించారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం (13) దరఖాస్తులు రాగా, అందులో (3) రెవెన్యూ శాఖ కు, (10) ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. స్వీకరించినవాటిలో వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి అప్పయ్య, ఇరిగేషన్ డిఈ అప్పలనాయుడు, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, పశు సంవర్ధక శాఖ అధికారి విజయ భాస్కర్, డిఐఈఓ వెంకటేశ్వర్లు, సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ రాములు, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి అరవింద్ రెడ్డి, డిప్యూటీ సిఈఓ రమాదేవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి



**-సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్**
**-పెండింగ్ ఓటరు నమోదు దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి**
**-సి విజల్ యాప్ ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుని వెళ్ళాలి**
**-రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ సన్నద్ధతపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిణ**

**వరంగల్, అక్టోబర్ 30, మనం ప్రతినిధి :** రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ను సజావుగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారులను సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఆదేశించారు. సోమవారం న్యూ ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారు లతో కలిసి పాల్గొనగా, జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, తూర్పు నియోజక వర్గం రిటర్నింగ్ అదికారి గా మునిసిపల్ కమైషనర్ రిజ్వాన్ బాషా, వర్ధన్నపేట రిటర్నింగ్ అదికారి గా జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అశ్విని తానాజీ వాకాడే నర్సంపేట్ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారిగా నర్సంపేట్ ఆర్డీఓ కృష్ణవేణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ, నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ సమయంలో సమయపాలన పాటించాలని అన్నారు.

ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి తప్పనిసరిగా ఓటరు జాబితా వివరాలు అందించాలని, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కేటాయించే సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అభ్యర్థుల సమక్షంలో ఈవీఎం యంత్రాల రెండవ ర్యాండమైజేషన్ చేపట్టాలని, అభ్యర్థులు అధికంగా ఉంటే సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పెండింగ్ ఓటర్ నమోదు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సక్రమంగా జరిగేందుకు ఓటరు స్లిప్పులను పంపిణీ చేయాలని, ఈవిఎం యంత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూం, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల్లో అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. ఈవీఎం యంత్రాలు తరలించే అధికారులకు అవసరమైన భద్రత కల్పించాలని అన్నారు.

పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని, పోలింగ్ కేంద్రాల జాబితా అభ్యర్థులకు, రాజకీయ పార్టీలకు అందజేయాలని, పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు ప్రత్యేక వసతులు కల్పించాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని, ఎన్నికల విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులకు, అత్యవసర సేవల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలు తప్పకుండా అమలు చేయాలని, సి విజల్ యాప్ ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుని వెళ్ళాలని అన్నారు.

మీడియా సెంటర్లు ఏర్పాటు చేయాలని, ఎన్నికల రికార్డులకు సంబంధించి ప్రతి అంశం భద్రపరచాలని అన్నారు. రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు అవసరమయ్యే వివిధ రకాల అనుమతులను వరుస క్రమం ప్రాతిపదికన నిష్పక్షపాతంగా అందించాలని అన్నారు. ఎన్నికల తనిఖీలలో భాగంగా నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, జిల్లాలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కమిటీ ప్రతి రోజు వచ్చే అప్పీల్ పై చర్చించి నిర్ణయం తీసుకోవాలని, 10 లక్షల కంటే అధికంగా నగదు జప్తు చేసిన సమయంలో ఐటి అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. నవంబర్ 3 నుంచి ఎన్నికల పరిశీలకుల క్షేత్రస్థాయి పర్యటన ఉంటుందని సన్నద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.

అధికారులతో కలెక్టర్ సమీక్ష .....

వీడియో కాన్ఫరెన్స్ ఆనంతరం జిల్లాలో నియమించిన వివిధ ఎన్నికల ఎంసిసి., వివిటి., వివిఎస్‌టి., ఎస్ఎస్‌టి., ఎఫ్ఎస్‌టి., టీమ్ లతో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య సమీక్షించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ నామినేషన్లు నవంబర్ 3 నుండి ప్రారంభం కానున్నందున ముందస్తుగా ఎన్నికల సిబ్బందికి నిర్వహణలో భాగంగా మూడు నియోజక వర్గాల మొత్తం సిబ్బంది 2036 కాగా 106 వర్ధన్నపేట తూర్పు నియోజక వర్గంలో లాల్ బహదూర్ కాలేజీ లో, 103 - నర్సంపేట లోని బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టక్నాలజీలో, 107-వర్ధన్నపేట నియోజక వర్గంలో వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీ లో ట్రైనింగ్ షెడ్యూల్ ప్రకారం నిర్వహించనున్నట్లు వారు అన్నారు.

నామినేషన్ల స్వీకరణ డిజిటల్ గడియారం ఏర్పాటు చేయాలని, నామినేషన్లు దాఖలు చేయడానికి అభ్యర్థి తో సహా 5 గురు సభ్యులు మాత్రమే రిటర్నింగ్ అధికారి కార్యాలయం లోనికి అనుమతి కలదని, నామినేషన్లు సమర్పించుటకు అభ్యర్థి వాహనంతో పాటు రెండు వాహనాలకు మాత్రమే అనుమతి కలదని, అభ్యర్థి కాన్వయ్ రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి 100 మీటర్ల మేరకు అనుమతి కలదని ఎన్నికల నిబంధనలు తూచ తప్పకుండ రిటర్నింగ్ అధికారులు పాటించాలని, నామినేషన్ల స్వీకరణ డిజిటల్ గడియారం ఏర్పాటు చేయాలని, జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిసి నోడల్ అధికారి పశుసంవర్ధక శాఖ జెడి డాక్టర్ బాలకృష్ణ, ఎన్నికల ఖర్చుల నోడల్ అధికారి పుష్పలత, జిల్లా కొ-ఆపరేటివ్ అధికారి సంజీవ రెడ్డి, కలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజ్ కుమార్, ఎన్నికల సూపరింటెండెంట్ విశ్వ నారాయణ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే అరూరి

**వరంగల్ టౌన్, అక్టోబర్ 30, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ 56 వ డివిజన్ పరిధిలోనీ పలు కాలనిలలో స్థిర పడిన ఏటూరునాగారం డివిజన్ పరిధిలోని గ్రామాల వారు నిర్వహించుకున్న బిఅర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ సిరంగి సునీల్, డివిజన్ అద్యక్షులు మణీంద్ర నాథ్ తదితరులు పాల్గొన్నారు.





# నాయిని సమక్షంలో కాంగ్రెస్ పార్టీ చేరిన ముస్లిం మైనారిటీలు

**-6 గ్యారెంటీ పథకాల ఎఫెక్ట్**



**హనుమకొండ, అక్టోబర్ 30, మనం న్యూస్ :** హనుమకొండ పోచమ్మ కుంట లోని ఫైన్ ఫంక్షన్ హాల్లో సోమవారం గ్రేటర్ వరంగల్ హనుమకొండ 6 వ డివిజన్ కు చెందిన సుమారు 300 మంది మొహమ్మద్ అజాం ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియహెూజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నాయిని రాజేందర్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అమలుకు నోచుకోని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టిందు, ఈ తొమ్మిదిన్నర ఏండ్లలో ఏ ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వలేదు, యువతకు ఉద్యోగాలు లేవు, విద్యార్థులకు ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ అందలేదు. ఒక్క డిఎస్‌సి లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే నెల లోపే సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో జామీర్, ముద సిర్, హబీబ్, సహదాబ్, సాక్లీన్, చోటు, అహ్మద్, ఖాజా, వసీం, సాబీర్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ వెస్ట్ ఏఐసిసి ఇంచార్జీ, సంజయ్ జాగీర్దార్, డివిజన్ అధ్యక్షుడు ఏ శివాజీ, కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, బాబా భాయ్, నసీం జాహాన్, రహీమున్నీసా బేగం, గుంటి స్వప్న, బొమ్మతి విక్రమ్, మీర్జా అజీజుల్లా బేగ్, డాక్టర్ పి రామకృష్ణ, బిన్నీ లక్ష్మణ్, ఏదులాపురం లక్ష్మణ్ పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం





**రఘునాథపల్లి, అక్టోబర్ 30, మనం న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ కాశీ విశ్వనాథ స్వామి ఆలయ ప్రధాన పూజారి నందిగామ పురుషోత్తం శర్మ ఇంట్లో సోమవారం షార్క్ సర్క్యూట్ తో ఇంట్లో సామాను పూర్తిగా దగ్ధమయ్యాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల ఇలా ఉన్నవి మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ ఆవల గల శ్రీ కాశి విశ్వనాథ స్వామి ఆలయ ప్రధాన పూజారి నందిగామ పురుషోత్తం శర్మ ఇంట్లో నుండి పొగలు రావడంతో గమనించిన స్థానికులు పురుషోత్తం శర్మకు చరవాణిలో సమాచారం అందించగా వెంటనే ఇంటికి చేరుకున్న పూజారి ఇంటి తలుపులు తెరిచి స్థానికుల సహాయంతో మండల ఆర్పారు అప్పటికే కాలి బూడిదైన బట్టలు, బియ్యం, బంగారు ఆభరణాలు, వెండి ఆభరణాలు పూర్తిగా కాలి బూడిద అయినవి. కాలిన వస్తువులను చూసి పూజారి కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగారు. పూజారి కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై పోలీసులు స్టేషన్లో పూజారి పురుషోత్తం శర్మ ఫిర్యాదు చేయగా ఎస్సై రఘుపతి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## శ్రద్ధాంజలి ఘటించిన కొండేటి శ్రీధర్



**వర్ధన్నపేట, అక్టోబర్ 30, మనం న్యూస్ :** వర్ధన్నపేట మండలం కేంద్రం లోని కొత్తపెల్లి గ్రామానికి చెందిన చిర్ర వెంకటయ్య నిన్న రాత్రి తాడి చెట్టు మీది నుండి జరి మృతి చెందగా వారి పార్ధీవదేహానికి పూలమాలతో నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను వర్ధన్నపేట మాజి శాసన సభ్యులు, బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ పరామర్శించారు. వారితో 44 వ డివిజన్ కార్పొరేటర్ జలగం అనిత రంజిత్, హనంకొండ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు అమృతరావు, వర్ధన్నపేట మండల్ అధ్యక్షులు రాయపురం కుమారస్వామి, జిల్లా నాయకులు కొండేటి సత్యం, పట్టణ ఉపాధ్యక్షులు వెలమకాంటి గిరిజన ప్రసాద్, శివ కొండేటి, అజయ్ కొండేటి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం



**వర్ధన్నపేట, అక్టోబర్ 30, మనం న్యూస్ :** వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జ్ నమిండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది ఈ సమావేశంలో రాయపుర సాంబయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని కష్టపడి పని చేస్తున్న ప్రతి కార్యకర్తకు నాయకునికి తగిన గుర్తింపు లేనిచో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఓటిమిచ్చిందే ప్రమాదం ఉంది టికెట్టు వచ్చిన అభ్యర్థులు ఆశ వాళ్ళందరిని కలుపుకొని పోయి జరగబోయే ఎన్నికలలో విజయం దిశగా నడవాలని ఒంటెద్దు పోకడమే పోతే కాంగ్రెస్ పార్టీకి నష్టం జరిగే అవకాశం ఉందని రాయపుర సాంబయ్య అన్నారు.

## వర్ధన్నపేటలో బిఆర్ఎస్ ప్రచారం



**వర్ధన్నపేట, అక్టోబర్ 30, మనం న్యూస్ :** వర్ధన్నపేట పట్టణం లో బూత్ నెంబర్ 208 బూత్ ఆరురి రమేష్ అన్నను లక్ష ఓట్ల మెజారిటీ లక్ష్యంతో గెలిపిం చాలని ఇంటి ఇంటి ప్రచారం చేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు 100 ఓట్ల ఇంచార్జులు పాల్గొన్నారు.

# పాలకుర్తి ప్రజలు ఎమ్మెల్యేగా అవకాశాలు ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

### -ఘన స్వాగతం పలికిన పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు





**పాలకుర్తి, అక్టోబర్ 30, మనం న్యూస్ :** నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికలకు వస్తున్నాని ప్రజలు ఒక్క అవకాశం ఇస్తే నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం అభ్యర్థి యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి అభ్యర్థి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసిప్రత్యేక పూజలు నిర్వహించారు.. సోమన్న ఆలయం నుండి బృందావన్ గార్డెన్ వరకు ఒగ్గుడోలు, డప్పు చప్పుళ్ళు, బోనాలు, బతుకమ్మ కోలాట పాటలు, పూల వర్షంతో ఆడపడుచులు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అభ్యర్థి యశస్విని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నియోజక వర్గంలో రేవంత్ రెడ్డి ఆశీస్సులతో పోటీ చేస్తున్ననని తెలిపారు.నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో గత 30 ఏళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు .రాబోయే ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేస్తానని అన్నారు. నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ గత ఆరు నెలలుగా ఈ నియోజకవర్గ ప్రజలు నన్ను ఆదరిస్తున్నారని తెలిపారు .తనకు టిక్కెట్ రాకుండా మహిళ అని చూడకుండా ఎన్నో కుట్రలు కుతంత్రాలు చేశారని ఆమె చెప్పారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఓటమిని ఒప్పుకొని తాను రాజకీయాల్లో ఎదగకుండా అనేక అడ్డంకులు ఒత్తిళ్లు చేస్తున్నారని బెదిరింపులకు భయపడేది లేదని ఆమె అన్నారు .నన్ను నమ్ముకున్న ప్రజలకు సేవ చేసేందుకు నా వంతుకు నా కోడలును బరిలోకి దింపుతున్నట్లు ఆమె చెప్పారు .ఈ ప్రాంతానికి సమ్మక్క సారక్కల్లాగా ఇద్దరం కలిసి ఉండి నియోజకవర్గ అభివృద్ధికి పని చేస్తామని ఆమె చెప్పారు. సోనియా గాంధీ రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిలు నా కోడలు కు కేటాయించారని ఆమె చెప్పారు. దయాకర్ రావు ని నియోజక వర్గం నుండి తరమడమే మా లక్ష్యం మని ఆమె అన్నారు.ఈ నెల రోజులు కష్టపడి పని చేయండి.మిగతా 5 సంవత్సరాలు మీకు సేవకులుగా పని చేస్తామని కార్యకర్తలు, ప్రజలకు పిలుపునిచ్చారు.కష్టించిన ప్రతి కార్యకర్తని కంటికి రెప్పలా కాపాడుకుంటా నని గెలుపులో మీరు ముందు వుండండి.. మీ (గ్రామ) అభివృద్ధిలో మేము ముందుంటామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, టిపిసీసీ సభ్యులు నిరంజన్ రెడ్డి, సోమేశ్వరరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, హమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, కృష్ణమూర్తి, సురేష్, ప్రభాకర్, నాయకులు వెంగళ్ రావు, జలగం కుమార్, మల్లారెడ్డి, రవీందర్ రావు, అచ్చిరెడ్డి, మల్లారెడ్డి, హరీష్, మహేందర్, భాస్కర్, పుల్లయ్య, నాగభూషణం, యాకయ్య, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# ఏజెన్సీలో స్పెషల్ డిఎస్సిని వెంటనే నిర్వహించాలి

### -రాజకీయ పార్టీల మేనిఫెస్టోలో ప్రత్యేకంగా పొందుపరచాలి



**వెంకటాపురం నుగూరు, అక్టోబర్ 30, మనం న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో స్పెషల్ డిఎస్సి ని నిర్వహించేలా రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో ప్రత్యేకంగా పొందుపరచాలని గోండ్వానా విద్యార్థి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కన్వీనర్ ఇర్పా ప్రకాష్ డిమాండ్ చేశారు. వెంకటాపురం మండల కేంద్రంలో సోమవారం గొండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షులు రేగ గణేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 5 వ షెడ్యూల్డ్ ప్రాంతంలో ఆదివాసి 9 తెగల విద్యావంతులు ఉన్నత విద్యను అభ్యసించి నిరుద్యోగులుగా మిగిలిపోయే ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తంచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసి విద్యా విధానంపై శ్వేత పత్రం విడుదల చేసి విద్య, ఉద్యోగ విధానం పై ఖచ్చితమైన చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసి నిరుద్యోగుల నుంచి పూర్తి స్థాయిలో తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులకు 100 శాతం స్థానిక సర్పంచుల రిజర్వేషన్ అమ్మలులో ఉన్నప్పుడు ఆదివాసి ఉద్యోగ రిజర్వేషన్ ఎందుకు పూర్తి స్థాయిలో ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు, ఆదివాసి జీవన విధానాన్ని పరిగణలోకి తీసుకొని ప్రత్యేక ఆదివాసి ఉద్యోగ రిజర్వేషన్ కేటాయించాలని, తమిళనాడు రాష్ట్రంలో 69 శాతం రిజర్వేషన్ అమల్లో ఉందని, అక్కడ జీవన విధానం కంటే షెడ్యూల్ ఏరియాలో ఆదివాసి జీవన విధానము చాలా వెనుకబడి ఉందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఆదివాసులకు ప్రత్యేక ఉద్యోగ రిజర్వేషన్ చట్టం ద్వారా కేటాయించి భారత రాజ్యాంగ 9 షెడ్యూల్లో పొందుపరచాలని అన్నారు. ఎన్నికల ప్రచారంలోకి వచ్చే ఎమ్మెల్యే అభ్యర్థులు ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి మరియు భద్రాచలం కేంద్రంగా లా కాలేజ్ మంజూరు చేసి ఆదివాసి నిరుద్యోగులకు హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొండ్వానా విద్యార్థి సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు. ఏక నర్సిహారావు, బాడిస సురేష్, గొండ్వానా సంక్షేమ పరిషత్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్, ప్రధాన కార్యదర్శి కనితి వెంకటకృష్ణ,పర్శిక అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నిరుద్యోగులను విస్మరించింది



**హనుమకొండ, అక్టోబర్ 30, మనం న్యూస్ :** యువకుల బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణాలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులను విస్మరించిందని ఏఐసిసి అధికార ప్రతినిధి డాలి శర్మ అన్నారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో ఏఐసిసి అధికార ప్రతినిధి డాలి శర్మ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రము ఏర్పాటు చేస్తామని కరీంనగర్ సభలో చెప్పిన మాట నిలబెట్టి కొని తెలంగాణా రాష్ట్రము ఏర్పాటు చేసింది సోనియా గాంధీ. ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణలో తమ కళలు సాకారం చేసుకుందామంటే నిరాశే మిగిలింది. తెలంగాణాలో బాగుపడ్డది అంటే అది కేసిఆర్ వారి కుటుంబం మాత్రమే. తెలంగాణా రాష్ట్రాన్ని చెదలు పట్టినట్టు పట్టి తెలంగాణా రాష్ట్రాన్ని మొత్తం కేసిఆర్ కుటుంబం దోచుకుంది, యువకుల బలిదానాల మీద ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం యువతను నిర్వీర్యం చేసింది. తెలంగాణా రాష్ట్రము నియంత పాలనలో ఉంది ప్రమాదపు టంచుల్లో ఉంది. బిఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళలపై దౌర్జన్యాలు జరుగుతున్నాయి. అధికారం కోసం బిఆర్ఎస్ పార్టీ ఎంతకైనా తెగిస్తారు, పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించింది కాంగ్రెస్ పార్టీ. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం. తెలంగాణా రాష్ట్రము ఏర్పాటు విషయంలో మాట నిలబెట్టుకున్నట్లే ఇప్పుడు కాంగ్రెస్ గ్యారంటీ లన్నింటిని మాహలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం మరియు చేయూత ఈ 6 గ్యారంటీ స్కీం లను తక్షణమే అమలు చేస్తాం. మోడీ 2014 లో ఏవిధంగా వచ్చిండు 15 లక్షలు ఇస్తానని అన్నాడు, రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని అన్నాడు నల్ల ధనం రూపు మాపుతానని అన్నాడు. ఉద్యోగాలు కల్పించిండా ? 15 లక్షలు ఇచ్చిండా ? 2 కోట్ల ఉద్యోగాలు ఇచ్చిండా ? కేవలం ప్రచారా ఆర్భాటం తప్ప ఏమి లేదు ప్రచారంతో పబ్బం గడుపుతున్నాడు. ప్రజలందరు ప్రేమతో, ఐక్యమత్యంతో ఉండాలని రాహుల్ గాంధీ భారత జోడో యాత్ర చేస్తే కుల మతాలను, విద్వేషాలను, హింసను రెచ్చగొట్టి దేశాన్ని విచ్ఛిన్నం చేస్తోంది బిజేపి. తెలంగాణా ప్రజల ఆకాంక్షను అర్థం చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణా రాష్ట్రాన్ని ఇచ్చింది. కాంగ్రెస్ గాలి వీస్తోంది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ సమాయత్తం. తెలంగాణ ప్రజలు యావత్తు కోరుకుంటుంది కాంగ్రెస్ అధికారం లోకి తీసుకుని రావాలని రాహుల్ గాంధీ కాంగ్రెస్ యాత్రను జయప్రదం చేయాలన్నారు.

## ఎమ్మెల్యే అరూరి పరామార్శ



**వరంగల్ టౌన్, అక్టోబర్ 30, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ గ్రేటర్ వరంగల్ 66 వ డివిజన్ హాసన్‌పర్తి పట్టణానికి చెందిన గరిగే పద్మావతి, శీలం కుమారస్వామి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలుసుకొని వారి ఇంటికి వెళ్ళి వారిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక డివిజన్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## మంగపేట మండల కేంద్రంలో సుమారుగా 50 మంది చేరిక



**ములుగు, అక్టోబర్ 30, మనం న్యూస్ :** మంగపేట మండల కేంద్రంలోని గంపోనీగూడెం గ్రామంలో మాజీ ఎంపీటీసీ మండవ రామకృష్ణ ఆధ్వర్యంలో సుమారుగా 50 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, మండల సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంసిఎంసి, సిసి కెమెరాల కంట్రోల్ రూమ్ ను సందర్శించిన కలెక్టర్

**ములుగు, అక్టోబర్ 30, మనం న్యూస్ :** రాష్ట్ర శాసన సభ ఎన్నికలను నేపథ్యంలో కలెక్టరేట్ ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ను (ఎంసిఎంసి) ను, సిసి కెమెరాల కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి సందర్శించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఈ సెంటర్ ద్వారా మీడియాకు అందించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎంసిఎంసి) ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనల వంటి వాటి పై తక్షణమే స్పందించడం జరుగుతుందని లోకల్ ఛానెల్స్ లో వచ్చే వార్తలను పూర్తిస్థాయిలో రికార్డు చేయాలని సూచించారు. వార్తా పత్రికలు, ఈ-పేపర్‌లు, టెలివిజన్ ఛానెల్‌లు, స్థానిక కేబుల్ నెట్‌వర్క్ లు, సోషల్ మీడియా, సంక్షిప్త సందేశాలు, ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాలతో సహా ప్రకటనలను ఎంసిఎంసి నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టుల పై ప్రత్యేక నిఘా ఉంచామని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి మీడియా పూర్తి సహకారం అవసరమని కలెక్టర్ ఈ సందర్బంగా అన్నారు. ఎన్ని కల కమిషన్ నిబంధనల మేరకు నియోజకవర్గం పరిధిలో మొత్తం నాలుగు చెక్ పోస్టులు ఏర్పాటు చేశామను, ములుగు మండలం మహ్మద్ గౌస్‌పల్లి, దేవనగర్, వెల్తుర్లపల్లి, ఏటూరునాగారంలో సిసి కెమెరాల ను ఏర్పాటు చేశామని, వీటి పరిధిలో ముమ్మరంగా తనిఖీలు జరుగుతున్నాయని, ప్రతి తనిఖీ రికార్డు చేయబడుతుందని అన్నారు. మద్యం, డబ్బు, ఇతర వస్తువుల అక్రమ తరలింపులు జరుగకుండా ఎల్ఎస్ఈడీ ద్వారా 24 గంటలు పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు.


# బిఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేష్‌కు ఎమ్మార్పిఎస్, ఎంపిఎస్ మద్దతు



**వర్ధన్నపేట, అక్టోబర్ 30, మనం న్యూస్ :** వర్ధన్నపేట మూడో సారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ను చూడాలి మాదిగ రాజకీయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బిఎన్ రమేష్ కుమార్ మాదిగ వర్ధన్నపేట నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ కు మాదిగ రాజకీయ పోరాట సమితి, మహాజన పోరాట సమితి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్టు మాదిగ రాజకీయ పోరాట సమితి వ్యవస్థాపాక అధ్యక్షులు బిఎన్ రమేష్ కుమార్ మాదిగ తెలిపారు. సోమవారం వర్ధన్నపేట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గత తొమ్మిదిన్నర ఏళ్ళుగా ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచారని అలాంటి నాయకుడిని మరోసారి గెలిపించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రానికి మూడోసారి కూడా ముఖ్యమంత్రి గా కేసీఆర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే గా అరూరి రమేష్ నే చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో అద్భుతంగా ఉందని, తద్వారా అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేకూరనుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి దళితులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దారన్నారు. ఆసరా పెన్షన్ పథకం కింద వృద్ధులకు రూ 5016, దివ్యాంగులకు రూ 6016 దశల వారిగా పెంపుదల చేసి అందించడం అద్భుతమని తెలిపారు. అదేవిదంగా రైతుబంధు 16 వేలు, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్, కేసీ ఆర్ భీమాతో తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ఐదు లక్షల భీమా, అన్నపూర్ణ పథకం ద్వారా సన్న బియ్యం, వంటి అనేక సంక్షేమ పథకాలును మేనిఫెస్టోలో పొందుపరిచారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వర్దన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ ఈరెల్లి శ్రీనివాస్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్కల వెంకటస్వామి మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటికాయల చిరంజీవి మాదిగ, రాష్ట్ర కార్యదర్శి రామంచ సారంగపాణి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్దల కుమార్ మాదిగ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి టి సంపత్, జెరిపోతుల విల్సన్ మాదిగ, జెరిపోతుల కరుణాకర్, రేణికుంట్ల రత్నాకర్, కట్కూరి దిలీప్, ఎలికట్టె ప్రభాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై సి-విజిల్ లో ఫిర్యాదు చేయాలి

**- జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా**




**జయశంకర్ భూపాలపల్లి జిల్లా, అక్టోబర్ 30, మనం ప్రతినిధి :** ప్రజలు తమ దృష్టికి వచ్చిన ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు ఉంటే సి-విజిల్ యాప్ లో ఫిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్లను మభ్య పెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడే వాటిని లైవ్ ఫోటోలు, లైవ్ వీడియోలను తీసి సి - విజిల్ యాప్ ద్వారా పంపాలని తెలిపారు. సి-విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులపై వంద నిమిషాలలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని, లైవ్ ఫోటోలు, వీడియోలను తీసేటప్పుడు, అప్లోడ్ చేసే సమయంలో జి.పి.ఎస్. ఆన్ లో ఉంచాలని, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ ద్వారా లోకేషన్ నమోదు అవుతుందని, సభలు, సమావేశాల్లో విద్వేషపూరిత కామెంట్స్ చేసిన, పార్టీ అభ్యర్థులు పంచే డబ్బులు, మద్యం, బహుమతులు లాంటి వివరాలను, అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించిన, ఇతర ఎన్నికల ఉల్లంఘనలపై లైవ్ ఫోటోలు, వీడియోలు సి - విజిల్ యాప్ ద్వారా పంపాలని సూచించారు. ప్రజలు సి-విజిల్ యాప్ ను తమ ఫోన్ లలో ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకొని తమ చుట్టుపక్కల జరుగుతున్న ఎన్నికల కోడ్ ఉల్లంఘనలను అప్లోడ్ చేసి తమ దృష్టికి తీసుకుని రావాలని, 24 గంటలు కలెక్టరేట్ కార్యాలయంలో సి-విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షణ చేయడం జరుగుతున్నదని, ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నెంబర్ లను గోప్యంగా ఉంచనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా తెలిపారు.

# గడప గడపకు ఆరు గ్యారెంటీ పథకాలు

**-ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు**



**ములుగు, అక్టోబర్ 30, మనం న్యూస్ :** ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు తుక్కుగూడలో జరిగిన భారీ బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలను క్లస్టర్ ఇంచార్జిలు గడప గడపకు తీసుకెళ్తు వివరించారు. మంగపేట మండల కోమట్‌పల్లి గ్రామంలో ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతక్క, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ ఆదేశాల మేరకు క్లస్టర్ ఇంచార్జ్ లు పోడెం నగేష్, బూర్గుల సతీష్ ఆధ్వర్యంలో తుక్కుగూడలో జరిగిన భారీ బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలను జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు గడపగడపకు తీసుకెళ్తు వివరిస్తున్నారు.

1) మహాలక్ష్మి పథకం :- కుటుంబంలో మహిళకు నెలకు 2500 రూపాయల నగదు, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్.

2) రైతు భరోసా పథకం :- ఎకరాకు 15 వేల రూపాయల పెట్టుబడి ఆర్థిక సహాయం, వరి పంటకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్, వ్యవసాయ కూలీలకు 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం.

3) గృహ జ్యోతి పథకం :- గృహ అవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు.

4) ఇందిరమ్మ ఇంటి పథకం :- ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం.

5) యువ వికాస పథకం :- విద్యార్థులకు ఐదు లక్షలతో విద్య భరోసా కార్డు.

6) చేయూత పెన్షన్ :- ఆసరా పెన్షన్ 4000 రూపాయలకు పెంపు. ఈ ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే అమలు చేస్తాం అని టీపీసీసీ అధ్యక్షులు పెద్దలు అనుముల రేవంత్ రెడ్డి, సీయల్పి నేత పెద్దలు బట్టి విక్రమార్క సంతకం పెట్టి హామీ ఇచ్చారు అని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.